హిందూమతమ్మీద మనసునిలవదనీ ఆలా ఆలా తలపోశాను. తలపోసి తలపోసి ఈ వ్యాసం హైందవజనోపయోగంకుగాను వ్రాశాను.

మన పూర్వపుగుళ్లు పోయాక మనం మహమ్మదీయుల మైతేనేమి? అని యనుకుంటూ తారీఖు చూచాను. నాడు క్రిష్టమస్‌డే—25-12-1937. క్రైస్తవులమైనా తప్పు లేదని భావించాను కూడాను.

.... .... .... .... ....

## ఎన్ని అమావాస్యలు

మనుష్యు లన్యోన్యం బాగా పోల్చుకుని పలకరించుకునేటంత పాళం తెలివింకా లోకానికి రాలేదు. అప్పుడే తెలతెలవారుతూ వుంది. వాతావరణం సమశీతోష్ణంగావుంది. ఉషశ్రీ తన మేలి ముసుగులోని కాళరణాలుగా ఒక్కొక్కదాన్నే తీసికొంటూ వున్నట్టుగా, చుక్కలు మాయమైపోతున్నాయి. ఏవీ? లేదొక్కటీ! కవిపించడంలే దొక్కటీ! సూర్యుడు? ఇంకా పైకి రాలేదు. చంద్రుడు? క్రితం రేత్రి అసలే పొడసూపలేదు.

పాతవాండ్లయినా రస్తామీద నాటి వుదయం వాళ్ళిద్దరూ కొత్తవ్యక్తుల్లా దోచేరు చూచేవాళ్ళకు—చూచేవాళ్ళు? వాళ్ళను చూచేవాళ్లు? ఏరీ? ఎవరూ లేరు!

అది తుడుస్తూ తుడుస్తూ ఆగింది. వాడు నడుస్తూ నడుస్తూ ఆగాడు. ఎక్కడ? వానిముందు అది. దానిముందు వాడు.

ఒకరి కొకరు ఎదు రెదురుగా-అమాత్రం దూరంలో ఏమాత్రం? రెండుగజాల దూరంలో.

"నీమగడు కనబడలేదేం, పదోవార్డులో ?"

"నామగడు రేత్రి చనిపోయినాడు."

"గాపకం వుందా, ఆమావాస కమావాస ?"

"ఆవద్దీవా బాబా ; చార్ అణా దోపైసా ! గాపకమే బాబా ! మగడు నచ్చిన అమావాస—దో అమావాస బాబా ! చార్ అణా దోపైసా ! దో అమావాస చార్ పైసా ! తెచ్చుకుంటాను బాబా ! అసలీ లోకంలో ఎన్ని అమావాసలు బాబా ?"

సంభాషణలో కడముక్క వాయు ఒరంగాల్ని అల్లలాడించే ఇంతలో బళ్ళున తెల్లారింది. బాగా తెల్లారింది. మాట్లాడుతూన్న వాళ్ళెవళ్లో ఏర్పాటుగా కనిపించేరు అందరికీ.

స్త్రీ ఏమన్నా పురపాలక సంఘమువారిచే నియమింపబడ్డ తుడుపుడుకత్తె. అనగా పట్టణ సంబంధమైన వీధులు తుడిచే పామర కుబ్జ. మగవా దేమన్నా హెచ్చువడ్డీ కప్పులిచ్చుకుంటూ, ఎప్పటికప్పుడు వసూలు చేసుకుపొయ్యే కాబూల్ పొడగరి. పట్నంలో ఈ మూల వాని యునికిపట్టయితే, ఆ మూల దాని కాపురం, ఉదయసంధ్యకూ సాయంసంధ్యకూ ఎంతదూరమో, యంత దూరపు సంబంధం గలవాళ్ళు వాళ్ళిద్దరూ. చూస్తే ఇరుసంధ్యలా ఎఱ్ఱదొలు ! కోస్తే ఇద్దరి యొడళ్ళా ఎఱ్ఱనెత్తురు ! ఒక తెగకు జెందినవాళ్లు వాళ్ళిద్దరూనని అనుకోవాలి అంటే, ఆదే తలపోసికోవాలె ఎవడైనా, ఎన్నిసార్లు అయినా. అది తప్పిస్తే, వాళ్ళిద్దరూ యన్యోన్యం అతి పరాయివాళ్ళు. అది పాకీ - వాడు పఠాన్.

పాకీ తెంపియొక్క ప్రశ్నకు పఠాన్ ఋణుడు నిరుత్తరుడైనట్టు దిక్కులు చూస్తూ, సరిగ్గా ఔక్క నిమేషం తన చేతిలోని తోలుబెత్తం గిర్రున త్రిప్పేడు. రెండోనిమిషం చౌరబడేలో—" దేవ్ ! వడ్డీ దేవ్ !" అన్నాడు. పాకీది—" నే నో మాటు తుడిస్తినా మరి ఆచోట గడ్డిమొలవదు బాబా ! చూడండి ఎంతబాగా తుడిచానో !" అంది. అప్పటికప్పుడే ఆమె వెనుక తట్టుకు వచ్చి నిలబడివున్న వార్డుబంట్రోతు అడుగుల అలికిడి కటు తిరిగి, అంది—గడచీపు రాడిస్తూ.

వార్డుబంట్రోతు—" తుడువు, బాగా తుడువు " అంటూ, కాబూల్ మనిషివంకకు చేరుకుంటూ—" ఇది నీవద్ద అప్పు తీసికొందా ?" అని అడిగేడు. " ఇదికాదు, దీని పెనిమిటి " అన్నాడు ఋణదాత. పాకీది తుడవడం మాని, బంట్రో తొంక చూస్తూ—" ఆడు రేత్రి సచ్చా " డంది. " రేత్రా ! మొన్న రేత్రా ?" అన్నాడు బంట్రోతు. ఆది—" ఆడు సచ్చినరేత్రికి నిన్నరేత్రికి తేడా అంటూ మీకు కనిపించిందేమో గాని, బాబా నాకేం కనిపించలే దంతపినరు. నిన్న పగలల్లా అమావాస, మొన్న రేతిరల్లా అమావాస ! బంట్రోతయ్యగారూ ! అసలీ లోకంలో ఎన్ని అమావాసలు బాబా !"

పాకీ పణతి వేసిన ప్రశ్నకు బంట్రోతన్న నిరుత్తరుడైనట్టు దిక్కులుచూస్తూ, సరిగ్గా నొక్కనిమేషం తన వొంటి మీది దవాలుబిళ్ళ మెరుగుకేసి చూచుకొనేడు. రెండో నిమిషం చౌరబడేలో—" పఠాన్‌సాబ్‌కీ వడ్డీ కట్టేశే ముందు నాకు నామామో లిచ్చేసెయ్యాలి. నీమొగుడు మంచం ఎక్కినరోజుల్లో రాకపోయినా, హాజర్ వేశా ! గాపకంవుందా ?" అన్నాడు.

పాకీది—" నేనోమాటు పడిపోతినంటే, మరి నారెండురెక్కలూ మీరిద్దరూ పట్టుకు పైకి లేవనెత్తినా, లెగలేను. నే గర్భిణీ మనిషిని! మీకెఱుకపడ్డంలేదూ ?" అంటూ నేలమీద కూలబడి పోయింది. ఆ స్త్రీ అమాంతంగా నేలమీద కూలబడి, అప్పుడే అలా వస్తూవున్న ఓ మోటారుకారుకు అడ్డంగా రోడ్డుమీద పడి పోయింది.

కారులోనుంచి పూర్తి దిరిసుమీదవున్న పోలీసు సూప రింటెంటు దిగేడు. "ఏమి? ఈ స్త్రీ ఆత్మహత్య చేసికోవా లనేనా, యిలా పడిపోయింది? లేక, ప్రమాదవశాత్తు పడి పోయిందా?—" అని బంట్రోతును పఠాన్ను అడిగేడు.

"పాకీమనిషిఅది! ఎంచేత పడిపోయిందంటే, ఏంచెప్ప గలం మేము" అన్నారు ఇద్దరూకూడా ఐకకంఠ్యంగా. "ఓ, పాకీ మనిషా? వీధులు తుడిచేదా? తుడుస్తూ తుడుస్తూ పడిపోయిందా?" అంటూ ఛాఫూర్‌ను కారుకు స్టార్టిమ్మనమని, తాను నడిపే చక్రం పట్టుకు హారన్ కొడుతూ, ఓవారగా రంయిని పోయేడు, ఆ వంకకు మరి చూణ్ణయినా చూడకుండా.

పాకీది హారన్ విందో లేదో, అక్కడున్న ఆ యిద్దర్నీ మఱచిపోయిందో జ్ఞప్తి నుంచుకుందో ఎవరి కెఱుక? ఆకాశం కేసి చూస్తూ—" భూమ్మీదెవరికీ తెలవకపోతే, ఆకాశం మీదోరి కైనా తెలవదా? అసలీలోకంలో ఎన్ని అమావాస లున్నదీ?" అంటూ, అక్కడే చనిపోయింది.

కాని, చనిపోయేముందు ఆమె ప్రసవించింది. ఆమె

పాకీవంశం నిలపనా? కాబూలీవాని అప్పు తీర్చనా? లేక, లోకాని కిన్ని అమావాసలని తెలియచెప్పనా ?

.... .... .... .... ....

# పునాది త్రవ్వు

ఎవడో ఒకడు తవ్వాలి. ఎవర్తో ఒకర్తె మొయ్యాలి అని చెప్పి భగవంతుడు ఆదిని వోయిద్దర్ని ప్రత్యేకించి కట్టడపు పునాదులు తియ్యడానిగ్గాను సృష్టించి వున్నట్టుగా, ఓ మగవాడు ఓ ఆడది నాటి ఉదయం పనిలో ప్రవేశించి చూపలు నాకరిస్తూన్నారు.

కొత్తగా ఇల్లు కడుతూవున్న యజమాని ఆ యింటి నమూనా గమనిస్తూ తన స్నేహితునితో ఎత్తు ప్రదేశమ్మీద నిలబడి చుట్టూ తిలకిస్తూ వున్నాడు.

బాల్య యౌవన కౌమార వార్ధక్యావస్థలు దైనందినం తనకు 'తప్పనిసరన్నట్టు ఎప్పటివలె పుట్టి పెరిగి సూర్యుడు విశ్చింతగా ఎండకాస్తూవుంటే ఒకానొక ముసిలివాడు తానంత వణకూ ఆశ్రయించి కూర్చునివున్న చింతచెట్టు విడిచిపెట్టి— కాలం శీతాకాలం కావడంచేత, ఎండలోకి దేకి మేకై వున్నాడు.

కొత్తయింటికట్టు ప్రదేశానికి చింతచెట్టుపట్టు కనిపిస్తూనే వుంటుంది. చింతచెట్టు దిగువను మైదానమ్మీదవుంది.

తనకొడుకు పాటుపడుతూన్న దదే ఆమెఅకేయని తనకు తెలిసివుండిన్నీ. తన కొడుక్కి కార్యరూపకంగా కాకపోయినా, గణనరూపకంగా కాకపోయినా, పదముపాడో పలుకాడో, ఆ మెట్ల మెట్లయెక్కేకన్న ఈ చెరెక్కడమే సుళువని అటే